# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




ఉప సర్పంచ్‌కు

## ఫుల్ డిమాండ్

పల్లెల్లో జోరుగా బేరసారాలు

2


సంపుటి : 01 | సంచిక : 84 | వరంగల్ | బుధవారం, 10 డిసెంబర్ 2025 | పేజీలు : 03


# ఆశీర్వదించి.. ఆదరించండి.. అండగా ఉంటాం

- సర్పంచి బరిలో విజయ నాగన్న గౌడ్
- బ్యాట్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** కమ్మగాని విజయ నాగన్న గౌడ్ పాలకుర్తి వాసులకు పరిచయం అక్కర్లేని పేరు. మాజీ ఎంపిటిసి సభ్యురాలు కూడా కావడంతో పట్టణ వాసులకు రాజకీయంగా సుపరిచితురాలు. దశాబ్దాల పాటు రాజకీయ రంగంలో అపార అనుభవం ఉన్న కుటుంబం కూడా. ప్రస్తుతం BRS తరఫున సర్పంచ్ అభ్యర్థినిగా పాలకుర్తి పంచాయతీ పోరులో నిలిచారు. గతంలో నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తి పంచాయతీ ఎన్నికలు సర్వత్ర ఆసక్తి రేపాయి. ఈసారి కూడా అదే రీతిలో కొనసాగుతున్నాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బారాసా అభ్యర్థుల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.






### ఎర్రబెల్లి, బారాస నేతలే కలిసొచ్చే అంశం

ప్రధాన పార్టీ నుంచి పాలకుర్తి సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కమ్మగాని విజయ (నాగన్న గౌడ్)ది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. దశాబ్దాల పాటు పార్టీలో ఉండగ.. గతంలో ఎంపిటిసి సభ్యురాలుగా గెలుపొంది పాలకుర్తి వాసులకు సేవలందించారు. అనుభవం కూడా తోడు ఉండడంతో ఈసారి పాలకుర్తి పీఠం తనకే దక్కుతుందని ఆశతో బరిలో నిలిచి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. బ్యాట్ గుర్తు రావడంతో విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. కార్యకర్తలు సైతం గెలుపుకు నిర్విరామంగా కృషి చేస్తున్నారు.



















# ఉప సర్పంచ్‌కు ఫుల్ డిమాండ్

- **ప్రధాన అభ్యర్థులతో ముందుగానే ఒప్పందం**
- **డిమాండ్ ఉన్న చోట లక్షల్లో ఇచ్చేందుకు అంగీకారం**
- **ఈసారి ఎక్కువగా యువకులే పోటీలో..**



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** పల్లెల్లో సర్పంచ్ ఎన్నికలు సర్వత్ర ఆసక్తిని రేపుతున్నాయి. అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో నిమగ్నమయ్యారు. మరోపక్క సర్పంచ్ తో సమానమైన ఉప సర్పంచ్ పదవికి ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఈసారి ఎన్నడూ లేని విధంగా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవితో పాటు ఉప సర్పంచ్ పదవికి కూడా తీవ్ర డిమాండ్ నెలకొంది. ముఖ్యంగా 30 ఏళ్ల లోపు వయసున్న యువకులు పోటీ పడుతుండడం విశేషం. వార్డు సభ్యుల్లోనూ ఎక్కువగా యువకులే కనిపిస్తున్నారు. రిజర్వేషన్లు కలిసిరాని చోట్ల, వార్డు మెంబర్గా గెలిచి ఉప సర్పంచ్ పదవి దక్కించుకోవాలని అనేకమంది ఆశావహులు ప్రయత్నిస్తున్నారు.

### లక్షల్లో బేరా సారాలు

పంచాయతీ నిధులు, బిల్లుల చెల్లింపుల్లో సర్పంచ్, సెక్రటరీతో పాటు ఉప సర్పంచ్కు కూడా 'జాయింట్ చెక్ పవర్' ఉండటమే దీనికి ప్రధాన కారణం. మేజర్ పంచాయతీల్లో ఈ పదవి కోసం రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఖర్చు చేసేందుకు కూడా వెనకాడటం లేదు. వార్డు సభ్యులను తమ వైపు తిప్పుకోవడానికి భారీగా నగదు ఆఫర్లు కూడా ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరికొందరు రహస్యంగా ఇతరత్రా ఒప్పందాలు కూడా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ తరహా విధానం పాలకుర్తి నియోజకవర్గం లో ఎక్కువగా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



# ఎన్నికలపై అలర్ట్ గా ఉండండి

- **విస్తృత తనిఖీలు చేపట్టాలి**
- **ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కాకూడదు**
- **జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**పాలకుర్తి వాణి, జనగామ :** ఎన్నికలను పారదర్శకంగా నిష్పాక్షికంగా నిర్వహించడంలో FST, SST బృందాల పాత్ర కీలకంగా ఉంటుందని జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపైన FST, SST బృందాలు, తహసీల్దార్ లతో మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వారు సమీక్షించారు. ఎన్నికల అబ్జర్వర్ మాట్లాడుతూ.. పోలింగ్ సమయంలో నగదు, మద్యం తదితర వాటిని చూపెట్టి ఓటర్లను ప్రలోబాలకు గురి చేయకుండా.. పోలింగ్ అయిపోయే వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రచార సమయం అయిపోగానే ఎక్కడ మీటింగ్ లు జరగకుండా చూడాలన్నారు. MCC ఆంక్షల మీద గ్రామ పంచాయతీ లలో టామ్ టామ్ వేపించాలన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక అయిపోయంత వరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పక్కాగా పాటించాలన్నారు. డిసిపి రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, నోడల్ ఆఫీసర్ విక్రమ్ పాల్గొన్నారు. రఘునాథ్ పల్లి మండలం లోని పలు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, డీసీపీ పరిశీలించారు.



# జాతీయ స్థాయి కరాటే పోటీలో 'కేరళ విషన్' విద్యార్థుల విజయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఇటీవల ఖమ్మం వర్తక సంగం భవనంలో జాతీయ స్తాయి కరాటే పోటీలు నిర్వహించారు. పోటీలో దాదాపు 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెడ్ స్టార్ కుంగ్ ఫు కరాటే నేర్చుకున్న కేరళ విషన్ మోడల్ స్కూల్ శాతాపురం ఎక్స్ రోడ్ విద్యార్థులు పాల్గొని, బంగారు, వెండి పథకాలు సాధించారు కటాస్ విభాగంలో వరుణ్ కుమార్,హరికృష్ణ,హరిశంకర్, స్పందన, మోక్ష, రిషి..బంగారు పథకాలు గెలుపొందగా, వర్షిక, అన్విత, లౌఖిత, శివకేతన్,సాత్విక, స్రవంతి.. వెండి పతకాలు గెలుపొందారని, వీరికి సిని హీరో సుమన్ చే, బహుమతులు అందచేశారు. కేరళ విజన్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సింధూ ప్రశాంత్, ఉపాధ్యాయులు లావణ్య, శ్రీనివాస్, క్రిష్ సార్లు వీరిని అభినందించారని మాస్టర్ బాలు కుమార్ తెలిపారు.



## ఘనంగా సోనియా గాంధీ

# జన్మదిన వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలకుర్తి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి జాతీయ కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కమ్మగాని పుష్పలీల కేక్ కట్ చేసి ఘనంగా సోనియా గాంధీ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# పెద్దమడూరులో బీఆర్ఎస్ ప్రచారం జోరు

- బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పానుగంటి గిరిని గెలిపించాలి
- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బబ్బర్ శ్రీకాంత్ గౌడ్

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** స్థానిక ఎన్నికల్లో భాగంగా పెద్దమడుర్ గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి పానుగంటి గిరి గెలుపుకై ఇంటింటా ప్రచారం చేపట్టారు.బిఆర్ ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పానుగంటి గిరిని భారీ మెజార్టీతో గెలిపించాలని జనగామ జిల్లా బిఆర్ ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ప్రజలను కోరారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం పనిచేసే ప్రజా సేవకుడు అని ఎన్నికల్లో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పెద్దమడుర్ గ్రామ బిఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.







# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, సీఈఓ జడ్పీ మాధురి షా, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




# ఎన్నికలను సజావుగా సాగాలి

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పంచాయితీ ఏన్నికలను సజావుగా నిర్వహించుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో మంగళవారం వీడియో సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగే పోలీస్ స్టేషన్ అధికారులతో ముచ్చటిస్తూ ఎన్నికలు ముందు,ఎన్నికల రోజు, ఓట్ల లెక్కింపు సమయంలో స్టేషన్ అధికారులు తీసుకుంటున్న బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎన్నికల రోజు, ఎన్నికలు అనంతరం నిర్వహించే బడే ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకొవాల్సిన ముందస్తూ బందోబస్తూ ఏర్పాట్లు, అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది నియామకం, బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన బందొబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్మాట్లాడుతూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సి వుంటుందని. ప్రధానంగా ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలని, పోలింగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలు కేవలం ఒక్కటే మార్గం వుండాల చూసుకోవాలని, ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో అదనపు పోలీసులను రప్పించుకోవాలని. పొలింగ్ సమయంలో ముగిసిన వెంటనే పోలింగ్ కేంద్రంలోని ఎవరిని అనుమతించకుండా, అప్పటి వరకు వున్న ఓటర్లను మాత్రమే ఓటేంసేందుకు అనుమతించాలని, పోలింగ్ పరసరాల్లో ప్రచారం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసులు మరింత అప్రమత్తం వుండాలని, ఓట్ల లెక్కింపు పూర్తయి సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ఎన్నిక అయ్యే వరకు పోలీస్ బందోబస్తు నిర్వహించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, కవిత, రాజ మహేంద్ర నాయక్‌తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా 'పంబా ఆరట్'



**పాలకుర్తి వాణి, నర్సంపేట :** శ్రీ శ్రీశ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి వారి "పంభాఆరట్" మహోత్సవ కార్యక్రమం భాగంగా బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి (శబరిమాల మేల్ శాంతి) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక "అభిషేక పూజ"లో పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ధర్మశాస్త అయ్యప్ప స్వామి వారి 25 వ మండల పూజ పంభా ఆరట్, మహా అన్నదాన కార్యక్రమం మాదన్నపేట చెరువు వద్ద నిర్వహించారు.ఇందులో భాగంగా కేరళ సంప్రదాయబద్ధంగా అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి జల స్నానాలు, అష్టాభిషేకాలతోమార్మోగిన శరణు ఘోష. ఈ ఉత్సవానికి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. అభిషేకాన్ని తిలకించడానికి మాదన్నపేట చెరువుకు వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ అయ్యప్ప స్వామి వారి జల క్రీడలు చేసే గొప్ప అదృష్టాన్ని అవకాశాన్ని రావాలని చెప్పి ఆలోచించినటువంటి శుభ ఘడియలు అని అన్నారు. నర్సంపేటలో రెండు పంటలకు గోదావరి జలాలు ఈ నియోజకవర్గానికి ఈ ప్రాంతానికి అయ్యప్ప ఆశీర్వాదంతో సాధన జరిగింది అని అన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341